క్లుప్తంగా

ప్రత్యేక పూజలు



మొక్కులు చెల్లించుకున్న బీజేపీ నాయకులు

జమ్మికుంట: ఇటీవల జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొం రయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీజేపీ నాయకులు కోటంచ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాయలంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సారథ్యంలో గెలుపు సాకారమైందన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాకుల రాజేందర్, పట్టణ, మండల అధ్యక్షుడు కొలకాని రాజు, సంపత్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి రామిడి సురేందర్‌రెడ్డి, నాయకులు ఎగ్గని చందు, పొనగంటి రవికుమార్, కైలాసకోటి గణేశ్, ఆకుల పోచయ్య, సిరిపురం రమేశ్, విజయ్‌పటేల్, దయ్యాల ప్రభాకర్ తదితరులున్నారు.

రంగస్థల కళాకారుల కొండాపూర్ గ్రామ కమిటీ



లక్ష్మీనారాయణ

చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ గ్రామకమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా బింగి లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షుడిగా వంగర మల్లేశం, ఉపాధ్యక్షుడిగా వేమునూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా తౌటు రాజారాం, కోశాధికారిగా వేమునూరి సంపత్, సహాయకార్యదర్శిగా చీకుట్ల రాజు, సలహాదారుడిగా వేమునూరి భాస్కర్, సభ్యులుగా వంగర చంద్రమౌళి, పెద్దపెల్లి జనార్దన్, తౌటు గంగారాం, వేమునూరి కేదారి, బింగి వెంకటేశ్, సున్నం ప్రసాద్, బూర్ల కుమార్, పైడిపెల్లి సాయికుమార్, బైరి శివగంగయాదవ్‌ను ఎన్నుకున్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం



వైద్యపరీక్షలు చేస్తున్న గీతాంజలి సురేశ్

జమ్మికుంట: పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు గీతాంజలి సురేశ్ ఆధ్వర్యంలో ఉచిత కిడ్నీ వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 150 మంది కిడ్నీ బాధితులకు స్కానింగ్, సీరం క్రియాటిన్ తదితర పరీక్షలు చేశారు. ఈసందర్భంగా గీతాంజలిసురేష్ మాట్లాడుతూ... వేసవిలో కిడ్నీ బాధితులు డీహైడ్రేట్‌కు గురయ్యే అవకాశం ఉందని, కూల్‌డ్రింక్స్ కాకుండా కొబ్బరినీరు, నిమ్మరసం, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎల్కా దేవేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

జమ్మికుంట: హైదరాబాద్‌లోని ఎయిమ్స్ ఒలింపియాడ్ హంట్ నిర్వహించిన పోటీల్లో జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి స్టేట్ ర్యాంక్‌లు సాధించారు. ఎనిమిదో తరగతి విద్యార్థిని నిహాతన్నుజ్ స్టేట్ లెవల్‌కలో ఐదో ర్యాంక్, ఏడో తరగతి విద్యార్థిని విశ్వశ్రీ జోనల్ లెవల్‌లో తొమ్మిదో ర్యాంక్ సాధించారు. ఆదివారం ఎయిమ్స్ ఒలింపియాడ్ హంట్ విన్నర్లకు రవీంద్రభారతిలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కడియాల ప్రభాకర్‌రావు, గుడ్ పపెర్డ్, యూనిక్ చిల్డ్రన్ కేర్ వ్యవస్థాపకుడు ఎండీ ఖలీముల్లాఖాన్ సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ వై.సునీల్, ప్రిన్సిపల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులను అభినందించారు.

హైనా దాడిలో లేగదూడ మృతి



మృతిచెందిన లేగదూడ వద్ద రైతు

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్ గ్రామానికి చెందిన రైతు చెప్యాల శ్రీనివాస్ లేగదూడ హైనాదాడిలో మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాలు.. రోజువారీగా పశువుల పాకలో లేగదూడ, ఆవులను కట్టేసి ఇంటికి వచ్చానని, ఆదివారం ఉదయం వెళ్లేసరికి లేగదూడ మృతిచెంది ఉందని హైనాదాడిలో లేగదూడ చనిపోయిందని, ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



రామడుగు: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హోమం



రామడుగు: బోనంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు: మండలంలోని వెదిర గ్రామ పరిధి వెంకటగిరిలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు నెత్తిన బోనంతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గ్రామస్తులతో కలిసి బోనం ఎత్తుకున్నారు.

వైభవంగా శ్రీసుదర్శన హవనం

రామడుగు: మండలంలోని వెదిర శ్రీవేంకటేశ్వర స్వామి, వెలిచాల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు రెండోరోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన, సహస్ర నామార్చన, ద్రావిడ వేద పారాయణం, పూర్ణ శరణాగతి, శ్రీ సుదర్శన హవనం(హోమం), పూర్ణాహుతి, ద్రావిడ దేశాత్తుమర కార్యక్రమాలను వేదపండితులు శ్రీధర్ ఆధ్వర్యంలో కొనసాగాయి. సోమవారం వెదిర శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి, వెలిచాల శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో శ్రీలక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవం దేవాలయాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. భక్తులు భారీగా తరలిరావాలని కోరారు.

చల్లంగ చూడు పెద్దమ్మ



తిమ్మాపూర్: పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్: ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి దీవెనలు మానకొండూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, అందరినీ చల్లగా చూడాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వేడుకున్నారు. మన్నెంపల్లి గ్రామంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రసమయి హాజరుకాగా ముదిరాజులతో పాటు గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. ఈసందర్భంగా పూజారులు రసమయికి ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు, మండల అధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, పొన్నం అనిల్ గౌడ్, పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, బోయిని కొమురయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లయ్య, సాయిలు, శ్రీనివాస్, మల్లేష్, రాజయ్య, అశోక్, జగదీష్, రాజమౌళి, కిష్టయ్య, వెంకటి, బాలయ్య, శంకర్, గంగాధర్, చంద్రమౌళి, సంపత్, మొండయ్య, స్వామి,ని సదయ్య, వేణుకుమార్, సంపత్, శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీకాంత్, రాములు, సది, కనకయ్య, రాములు, కనకరాజేశం, రాజమల్లు, ముదిరాజ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

గంగాధర: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గర్శకుర్తి, ఉప్పరమల్యాల, కురిక్యాల, తాడిజర్రి తదితర గ్రామస్తుల విన్నపంతో కరీంనగర్ నుంచి గర్శకుర్తి ద్వారా వేములవాడకు ఆర్టీసీ బస్సు సర్వీసును ఆదివారం ప్రారంభించారు. కరీంనగర్, కురిక్యాల, ఉప్పరమల్యాల, గర్శకుర్తి, విలాసాగర్ ద్వారా వేములవాడకు బస్సు చేరుకుంటుందని మహిళా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత–శ్రీనివాస్‌రెడ్డి, వెలిచాల తిరుమల్‌రావు, తోట కరుణాకర్, వేముల భాస్కర్, పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగయ్య, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రోమాల రమేష్, కర్ర బాపురెడ్డి, కోల ప్రభాకర్, అలువాల నాగలక్ష్మి, తిరుపతి, రేండ్ల శ్రీనివాస్, మహేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న బీఎస్పీ, మాలమహానాడు నాయకులు

చొప్పదండి: జగిత్యాల జిల్లాలో అంబేడ్కర్ విగ్రహంపై చెప్పుల దండ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ, మాల మహానాడు ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులను శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మనోహర్, మాల మహా నాడు మండల అధ్యక్షుడు చంద్రయ్య, ఉదయ్, నవీన్, శంకర్, రామయ్య, లచ్చయ్య, నర్సయ్య, సాయి కిరణ్, తదితరులున్నారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

గన్నేరువరం: తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక సోమవారం ఉదయం 10.30 నుంచి ఒంటిగంట వరకు నిర్వహించనున్నామని విద్యుత్‌శాఖ ఏఈ ఆంజనేయులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులతో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో కర్ర శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన యూపీఎల్–5 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆదివారం హాజరై మాట్లాడారు. క్రీడలు స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నాయకులు మధుసూదన్, కంకణాల విజయేందర్ రెడ్డి,బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, ముక్కెర మల్లేశం, అజయ్, విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాలకిషన్

మానకొండూర్: సహకార సంఘాలపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో సొసైటీ చైర్మన్ల పదవీకాలాన్ని ఆరునెలలు పొడిగించారని, ప్రభుత్వ జీఓను తుంగలో తొక్కిన ఎమ్మెల్యే మండలంలోని 12 సొసైటీల్లో ఏడు చైర్మన్లను తొలగించి వారి స్థానంలో ప్రత్యేకాధికారులను ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన జీఓ ఒకే విధంగా ఉంటుందని, మండలంలో జీఓ ఎందుకు అమలు కావడంలేదో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోనికి వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ చైర్మన్ల పూర్తి కాలాన్ని కొనసాగించామని గుర్తు చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అభివృద్ధి పథంలో నడుస్తున్న సహకార సంఘాలను భ్రష్టు పట్టించడం భావ్యం కాదని, రైతులకు కాల్వల ద్వారా నీరందించడంలో విఫలమయ్యారని, రైతుబంధు, రుణమాఫీ అందక, యూరియా లభించక రైతులు కష్టాలు పడుతున్నారని, అధికారం ఉందని అహంకారంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఊరుకోమని హెచ్చరించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో కమీషన్ల దందా నడుస్తోందని, ప్రజలందరు కమీషన్ల నారాయణ అంటున్నారని, సొసైటీల్లో రాజకీయ జోక్యం తగదని, ప్రత్యేకాధికారుల నియామకంపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని, రైతులతో రాజకీయాలు చేయొద్దని హితవు పలి కారు. కార్యక్రమంలో నాయకులు శాతరాజు యాదగిరి, నెల్లి సంపత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు





తిమ్మాపూర్: తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ వద్ద రాజీవ్ రహదారిపై ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. మహాత్మానగర్‌కు చెందిన ఆర్‌ఎంపీ మరో వ్యక్తి తిమ్మాపూర్ వైపు బైక్‌పై బయల్దేరారు. రాత్రి10:30గంటల ప్రాంతంలో మహాత్మానగర్ స్టేజీ వద్దకు రాగానే రామకృష్ణ కాలనీకి చెందిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వెళ్తూ.. ముందుగా వెళ్తున్న ఆర్‌ఎంపీ బైక్‌ను ఢీకొట్టారు. దీంతో ఐదుగురు కింద పడ్డారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న తిమ్మాపూర్ సీఐ స్వామి సంఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో ఐదుగురుని కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చొప్పదండి: గుమ్లాపూర్‌లో టీచర్లను సన్మానిస్తున్న 2000-01 పదో తరగతి విద్యార్థులు

చొప్పదండి/సైదాపూర్: చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000–01, సైదాపూర్ మండలం వెన్నంపల్లి ఉన్నత పాఠశాల 2001–02 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆయా పాఠశాలల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువు చెప్పిన టీచర్లను సన్మానించారు. గుమ్మాపూర్‌లో విశ్రాంత టీచర్లు వెంకటరంగయ్య, పూర్వ విద్యార్థులు మహేశ్, నర్సింగం, మోహన్, రాములు, బాలకృష్ణ, మమత, భార్గవి, మధుశ్రీ, వెన్నంపల్లిలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, మోహన్‌రెడ్డి, వేణుగోపాల్,రాజిరెడ్డి, రాజయ్య, రవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



సైదాపూర్: వెన్నంపల్లి ఉన్నత పాఠశాల 2001-02 పదోతరగతి విద్యార్థులు



మానకొండూర్: మండలంలోని ఈదులగట్టెపల్లి నుంచి అన్నారం గ్రామానికి వెళ్లే దారిలో డీబీఎం 3 ఉపకాలువపై ఉన్న కల్వర్టు ధ్వంసమవుతోంది. ఇసుక లారీలు, ట్రాక్టర్ల రవాణాతో కల్వర్టు కుంగుతోందని, సంబంధిత అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వెంకన్న, పంచాయతీరాజ్ ఏఈ, సెల్ నంబర్: 9440501432

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

చదరంగం పోటీలు



బహుమతులతో క్రీడాకారులు

కరీంనగర్‌స్పోర్ట్స్: నగరంలోని జీనియస్ చెస్ అకాడమీలో ఆదివారం రైస్ ఆఫ్ ది చెస్ టైటాన్ ఓపెన్, వివిధ కేటగిరీల్లో చదరంగం పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతితో పాటు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో గోదావరిఖని ట్రినిటీ కాలేజీ ప్రిన్సిపాల్ యుగేందర్, జీనియస్ చెస్ అకాడమీ చైర్మన్ కంకటి కనకయ్య, డైరెక్టర్ అనూప్‌కుమార్, స్పోర్ట్స్ కోచ్ శ్రీకాంత్, చీఫ్ ఆర్బిటర్ అరుణ్, సృజన్‌కుమార్, అభిరామ్, రేవిక్, నితిన్, శ్రీనిజ, ప్రబుచంద్ర, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



వేడుకల్లో విద్యార్థినులు

కరీంనగర్: నగరంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం వడ్లమూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కపిల్ బాల కుటీర్ విద్యార్థులతో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రస్తుత కాలంలో ఆడ పిల్లలు ఎలా జీవించాలి, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలని అనే విషయాలను వడ్లమూడి ఫౌండేషన్ చైర్మన్ రంగారావు వివరించారు. అనంతరం విద్యార్థులకు డిబేట్, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, పాఠశాల అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజినీర్ కోలా అన్నారెడ్డి, సమితి అధ్యక్షుడు రమణాచారి, కార్యదర్శి సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి దేవేందర్ రావు, పాఠశాల హెచ్‌ఎం రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



సినీనటి లహరి షారిని సన్మానిస్తున్న ఆస్పత్రి బృందం

కరీంనగర్ టౌన్: నగరంలోని రెనే హాస్పిటల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవాల్లో ముఖ్య అతిథిగా సినీనటి లహరి షారి హాజరయ్యారు. మహిళలు సమస్యలపై సరైన అవగాహన కలిగి ఉండి దృఢమైన ఆలోచన విధానంతో ఎదుర్కోవాలన్నారు. ఆస్పత్రి అధినేత డాక్టర్ బంగారి స్వామి, డాక్టర్ రజిని, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించారు.

ఆందోళన చెందొద్దు

ఇల్లందకుంట: ఈ నెల 14న సంభవించే సంపూర్ణ చంద్రగ్రహణం మనదేశంలో కనిపించదని, అపోహలతో ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బ్రహ్మశ్రీ సువర్ణశ్రీధర్‌శర్మ తెలిపారు. ప్రజలు ఎలాంటి నియమాలు పాటించాల్సిన అవసరంలేదని, కొన్ని దేశాలలో గ్రహణం కనిస్తుందన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రాములు - 9160083195
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా:
9951602934, 9951602933, 9951602824
Office mail : knrjagati@gmail.com